క్లుప్తంగా

వైఎస్సార్ సీపీకి త్రైత సిద్ధాంత భక్తుల మద్దతు



పిడుగురాళ్ల: పట్టణంలోని వైఎస్సార్ సీపీ కార్యాలయంలో త్రైత సిద్ధాంత భక్తులు వైఎస్సార్ సీపీకి మద్దతు తెలిపారు. గురజాల ఎమ్మెల్యే అభ్యర్థి కాసు మహేష్‌రెడ్డిని కలిసి, మద్దతు ఆయనకు ఉంటుందని తెలియజేశారు. కటికం సైదారావు, కె.అరుణ, కె.కోటేశ్వరరావు, కె.నారాయణమ్మ, కె.గోపి, డి.శ్రీను, ఎం.వీరయ్య, ఎస్.వెంకటలక్ష్మీ, సీహెచ్ అనురాధ, టి.రాఘవ, ఎం.అమర్, బి.చిరంజీవి, బి.శివ ఉన్నారు.

వాహనాల తనిఖీ



రెంటచింతల: ఎన్నికల ప్రవర్తన నియమావళి పర్యవేక్షణ(ఫ్లయింగ్ స్క్వాడ్) అధికారి కె.పాపయ్య శనివారం తన సిబ్బందితో పాలువాయి జంక్షన్ వద్ద వాహనాల తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనుమానాస్పద వాహనాలు, చెక్ పోస్టుల వద్ద తనిఖీలు చేపడుతున్నట్లు తెలిపారు. ప్రవర్తన నియమావళి ఉల్లంఘనకు పాల్పడితే.. సీ-విజిల్ యాప్‌లో ఫిర్యాదు చేయాలని చెప్పారు.

పోలింగ్ స్టేషన్‌లోకి సెల్‌ఫోన్ అనుమతి లేదు



పిడుగురాళ్ల: పోలింగ్ స్టేషన్‌లోకి సెల్ ఫోన్ అనుమతి లేదని పట్టణ సీఐ పీవీ ఆంజనేయులు తెలిపారు. పట్టణంలోని పోలీస్ స్టేషన్‌లో శనివారం ఆయన విలేకరుల సమావేశం నిర్వహించి, మాట్లాడారు. అన్ని క్రిటికల్ పోలింగ్ స్టేషన్‌లలో సీసీ కెమెరా సర్వైలెన్స్ ఉన్నాయని తెలిపారు. పట్టణ, మండలంలోని రౌడీషీటర్లు, ట్రబుల్ మాంగర్స్ 278 మందిని, గ్రామాల్లో యాక్టివ్‌గా ఉండే అన్ని పార్టీలకు చెందిన 711 మందని బైండోవర్ చేసినట్లు వెల్లడించారు. వారి నుంచి ఆరు నెలల సత్ప్రవర్తన, రూ.2లక్షల బాండు తీసుకున్నట్లు చెప్పారు. పోలింగ్ రోజు 144 సెక్షన్, 30 పోలీస్ యాక్ట్ అమలులో ఉంటుందని, నలుగురు లేదా అంతకంటే ఎక్కువ మంది గుమిగూడి ఉండరాదని స్పష్టం చేశారు. ప్రతి ఒక్కరూ నిష్పక్షపాతంగా నిర్భయంగా తమ ఓటు హక్కు వినియోగించుకోవాలన్నారు.

గిరిజన మహిళల మద్దతు

విజయపురిసౌత్: మాచర్ల మండలం చింతల తండాలో శనివారం వైఎస్సార్ సీపీ చెందిన గిరిజన మహిళలు భారీ ర్యాలీ నిర్వహించారు. గ్రామంలోని పలు వీధుల్లో తిరుగుతూ ఎమ్మెల్యే అభ్యర్థి పిన్నెల్లి రామకృష్ణారెడ్డిని, నరసరావుపేట ఎంపీ అభ్యర్థి పి.అనిల్‌కుమార్‌ను ఫ్యాను గుర్తుపై రెండు ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. సర్పంచ్ శ్రీనునాయక్, ఢాక్యా నాయక్, జఠావత్ గాసిరామ్ నాయక్, హనుమానాయక్, గబ్బర్ సింగ్ నాయక్, రమావత్ గాసీరామ్ నాయక, జగపతి నాయక్, శ్రీనునాయక్, పర్మా నాయక్ పాల్గొన్నారు.

జగన్‌ను మళ్లీ సీఎంను చేస్తేనే రాష్ట్రాభివృద్ధి

వైఎస్సార్ సీపీ మాచర్ల అభ్యర్థి పిన్నెల్లి



గుండ్లపాడులో యాపిల్ గజమాలతో పీఆర్కేకు స్వాగతం

వెల్దుర్తి: రాష్ట్రం అన్నీ రంగాల్లో అభివృద్ధి చెందాలంటే మళ్లీ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని సీఎంను చేసుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని వైఎస్సార్ సీపీ మాచర్ల ఎమ్మెల్యే అభ్యర్థి పిన్నెల్లి రామకష్ణారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం రాత్రి గుండ్లపాడు గ్రామంలో జరిగిన ఎన్నికల ప్రచార కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. గ్రామస్తులు, పార్టీ శ్రేణులు భారీ యాపిల్ గజమాలతో ఘన స్వాగతం పలికారు. మహిళలు గుమ్మడికాయలతో దిష్టి తీసి, హారతులు పట్టారు. ఈ సందర్భంగా పీఆర్కే మాట్లాడారు. సోమవారం సార్వత్రిక ఎన్నికల పోలింగ్‌లో ఫ్యాను గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. పురగిరి క్షత్రియ సామాజిక వర్గానికి శ్రీశైలంలో సత్రం నిర్మాణ హామీనిచ్చి, 52 సెంట్ల స్థలాన్ని మంజూరు చేసినట్లు గుర్తుచేశారు. సత్రం నిర్మాణానికి రూ.10 లక్షలు విరాళంగా ఇస్తామని చెప్పామన్నారు. చంద్రబాబునాయుడు ప్రజలను మరోసారి మోసం చేసేందుకు రంగు రంగుల పత్రాలతో ప్రజలను మభ్యపెడుతున్నారని విమర్శించారు. వైఎస్సార్ సీపీ రాష్ట్ర ఎస్టీ సెల్ అధ్యక్షుడు మేరాజోత్ హనుమంత్ నాయక్, పల్లపాటి గురుబ్రహ్మం, చింతా శివరామయ్య, బొమ్మిరెడ్డి సుబ్బారెడ్డి, సర్పంచ్ నారాయణ, ఉప సర్పంచ్ కృష్ణ, ఆంజనేయులు, శ్రీనివాసరావు, యలమంద, కోటయ్య, వెంకటరెడ్డి, రఘురామయ్య, కోటేశ్వరరావు, శ్రీనివాసరావు, ఆదినారాయణ, శివ పాల్గొన్నారు.

ఐక్యతతో పనిచేద్దాం..

మాచర్ల రూరల్: మండలంలోని కంభంపాడు గ్రామంలో శనివారం వైఎస్సార్ సీపీ అభ్యర్థి పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. 4 శాతం ముస్లిం రిజర్వేషన్‌ను రద్దు చేస్తామన్న పార్టీతో చంద్రబాబు నాయుడు జత కడుతూ మైనార్టీలను మోసం చేసేందుకు సిద్ధమయ్యాడని దుయ్యబట్టారు. ఎన్‌డీఏలో ఉండి రిజర్వేషన్ కోసం పోరాటం చేస్తానని ఆయన చెప్పగలడా అని ప్రశ్నించారు. ఎన్ఆర్‌సీ, సీఏఏ అంశాలపై చిత్తశుద్ధి లేదని మండిపడ్డారు. గతంలో కూటమి పేరుతో ఇచ్చిన హామీలు అమలు చేయలేదని, సూపర్ 6 అంటూ అంటూ మోసపూరిత హామీలతో మరోసారి ప్రజలను మోసం చేసేందుకు వస్తున్నారని మండిపడ్డారు. గ్రామంలోని మసీదులో ప్రార్థనలు చేసి, పెద్దల ఆశీర్వాదం తీసుకున్నారు. వైఎస్సార్ సీపీ నాయకులు చంద్రశేఖర్‌రెడ్డి, సాంబిరెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, శ్రీనివాసరెడ్డి, రామకోటయ్య, శ్రీనివాసరెడ్డి, నాగిరెడ్డి, రామస్వామి, బ్రహ్మానిరాముడు, నాసరయ్య, పెద బుజ్జి, వెంకటేశ్వర్లు, కోటేశ్వరరావు, చిన కోటయ్య, సీతయ్య, వెంకయ్య, రంగయ్య, చౌడయ్య, నరసింహారావు, సత్యం, కృష్ణ, చౌడయ్య, పోతురాజు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



కంభంపాడు గ్రామం మసీదు పెద్దల ఆశీర్వాదం తీసుకున్న పీఆర్కే

సీఎం జగన్ పాలనలో అందరికి సంక్షేమం

విజయపురిసౌత్: సీఎం వైఎస్ జగన్ పాలనలో అందరికి సంక్షేమ ఫలాలు అందాయని మాచర్ల వైఎస్సార్ సీపీ అభ్యర్థి పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. శనివారం మాచర్ల మండలంలోని కొత్తూరు గ్రామంలో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఐదేళ్ల జనరంజక పాలన అందించిన వైఎస్సార్ సీపీ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని కోరారు. రానున్న కాలంలో మరింత మేలు చేకూరాలంటే ఫ్యాను గుర్తుకు ఓటు వేసి, గెలిపించాలన్నారు. ముందుగా బాణ సంచా, గజమాలలతో పీఆర్కేకు ఘన స్వాగతం పలికారు. బొమ్మిరెడ్డి సుబ్బారెడ్డి, మేరాజోత్ హనుమంతు నాయక్, వైస్ ఎంపీపీ సుజాత కోటిరెడ్డి, అచ్చిరెడ్డి, మణికుమారి, మంగ్యాబాయి, వెంకటేశ్వరరెడ్డి, బంగారెడ్డి, శ్రీనివాసరెడ్డి, వెంకటశివారెడ్డి, సాంబనాయక్, దొడ్డ రాజు పాల్గొన్నారు.

జగన్‌కు మద్దతు పలకండి..

మాచర్ల: ఎస్‌కేబీఆర్ గ్రౌండ్స్‌లో వాకర్స్ అసోసియేషన్ సభ్యులు, వాకర్స్‌తో వైఎస్సార్ సీపీ అభ్యర్థి పిన్నెల్లి రామకృష్ణారెడ్డి శనివారం మాట్లాడారు. వైఎస్సార్ సీపీకి మద్దతు నిలవాలని అభ్యర్థించారు. మున్సిపల్ చైర్మన్ మాచర్ల చిన ఏసోబు, బోయ రఘురామిరెడ్డి, తురక కిషోర్, అబ్దుల్ జలీల్, వైస్ చైర్మన్ నరసింహారావు, పట్టణ అధ్యక్షుడు శ్రీనివాసరావు, సత్యనారాయణ, అధ్యక్షుడు నాగేశ్వరరావు, పిన్నెల్లి హనిమిరెడ్డి, అప్పారావు, నారాయణ, సురేష్, చెన్నా, వెంకట నాగేశ్వరరావు, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

సార్వత్రిక ఎన్నికలకు సర్వం సిద్ధం

రెంటచింతల: మండలంలోని వివిధ గ్రామాల్లో 50 పోలింగ్ కేంద్రాలను సోమవారం సార్వత్రిక ఎన్నికల పోలింగ్‌కు సిద్ధం చేశారు. మొత్తం 11 గ్రామాలకు సంబంధించి 40,603 ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ఇందులో పురుషులు 19,531మంది, మహిళలు 21,071 మంది, ఇతరులు ఇద్దరు ఉన్నారు. గ్రామాల వారీగా చూసుకుంటే.. రెంటచింతల 12,966, పాలువాయి 3,642, పాలువాయిగేటు 1,464, తుమృకోట 4,276, కొత్తగంగరాజు పల్లి 316, పశర్లపాడు 2,484, మల్లవరం 1,688, జెట్టిపాలెం 3,302, గోలి 1,405, మిట్టగుడిపాడు 1,569, రెంటాల 4,060, మంచికల్లులో 3,431 మంది ఓటర్లు ఉన్నారు. మండలానికి సంబంధించి 197 నుంచి 246వ నంబరు వరకు పోలింగ్ కేంద్రాలున్నాయి. మహిళా ఓటర్లు 1,540మంది అధికంగా ఉన్నారు.

2019లో వైఎస్సార్ సీపీ ప్రభంజనం

గత సార్వత్రిక ఎన్నికల్లో రెంటచింతల మండలంలో వైఎస్సార్ సీపీ ప్రభంజనం సృష్టించింది. రెంటచింతల, రెంటాల, పాలువాయిలో గతంలో కనీవిని ఎరుగని రీతిలో ఫ్యాన్ గాలి బలంగా వీచింది. రెంటచింతలలో 2,501, రెంటాలలో 1,857, పాలువాయిలో 982, మంచికల్లు 367, మల్లవరం 232, పశర్లపాడు 217, మిట్టగుడిపాడు 59, పాలువాయి గేటు 40, గోలి గ్రామంలో 8 ఓట్ల మెజార్టీలను వైఎస్సార్ సీపీ కైవశం చేసుకుంది. మొత్తంగా 5,686 ఓట్ల మెజార్టీని సాధించింది.



సెయింట్ జోసఫ్ పాఠశాల పోలింగ్ కేంద్రం

పీఆర్కే విజయానికి ప్రత్యేక పూజలు

కారెంపూడి: వైఎస్సార్ సీపీ మాచర్ల అభ్యర్థి పిన్నెల్లి రామకృష్ణారెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ కారెంపూడి వడ్డెర సంఘం నాయకులు శనివారం కాలి నడకన అడిగొప్పల శ్రీ నిదానంపాటి శ్రీలక్ష్మి అమ్మవారిని దర్శించుకున్నారు. వీర్ల అంకాలమ్మ తల్లి దేవాలయంలో ప్రత్యేక పూజల అనంతరం దుర్గి మండలంలోని శ్రీలక్ష్మి అమ్మవారిని కాలి నడకన వెళ్లి దర్శించుకున్నారు. శ్రీలక్ష్మి అమ్మవారి దీవెనలు పీఆర్కేపై ఉండాలని ప్రత్యేక పూజలు చేశారు.



అంకాలమ్మ గుడిలో వడ్డెర సంఘం నాయకులు

మాదిగలను ఆదుకుంది వైఎస్సార్ సీపీనే..

పిడుగురాళ్ల: మాదిగలను అన్ని రకాలుగా అందుకుంది వైఎస్సార్ సీపీ ప్రభుత్వమేనని మున్సిపల్ వైస్ చైర్మన్ కొమ్ము ముక్కంటి అన్నారు. పట్టణంలోని ఆ పార్టీ కార్యాలయంలో శనివారం ఆయన విలేకరుల సమావేశం నిర్వహించి, మాట్లాడారు. తెలుగు దేశం పార్టీ ప్రభుత్వంలో మాదిగలకు రెండు పదువులు మాత్రమే ఇచ్చినట్లు తెలిపారు. గురజాల ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి తొమ్మిది పదువులు కేటాయించారని చెప్పారు. ఎమ్మార్పీఎస్ నాయకుడు రుద్రపోగు సురేష్ మాటలను ఆయన తీవ్రంగా ఖండించారు. చంద్రబాబు గతంలో దళితులుగా ఎవరు పుట్టాలనుకుంటారని అన్న మాటను గుర్తుచేశారు. అదే విధంగా తెలుగు దేశం పార్టీ నాయకులు ఎంతో మంది ఎస్సీ, ఎస్టీలను తిట్టారన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ మద్దతు ఎప్పుడూ వైఎస్సార్ సీపీకే ఉంటుందని తెలిపారు. వైఎస్సార్ సీపీ కౌన్సిలర్లు పసుపులేటి ఆనంద్, సుందరరావు, మార్కెట్ యార్డు డైరెక్టర్ స్వామి, పట్టణ యూత్ అధ్యక్షుడు సుధీర్, నాయకులు డ్యానీ, సంతోషరావు, యాకోబు, యోహాను, ప్రేమ్ ఉన్నారు.



విలేకరులతో వైస్ చైర్మన్ ముక్కంటి, నాయకులు

బలహీన వర్గాల అభివృద్ధి సీఎం జగన్‌తోనే సాధ్యం

వైఎస్సార్ సీపీ ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు హనుమంత్ నాయక్

విజయపురిసౌత్: ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీల అభివృద్ధి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డితోనే సాధ్యమని వైఎస్సార్ సీపీ ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు మేరాజోత్ హనుమంత్ నాయక్ పేర్కొన్నారు. శనివారం ఆయన పార్టీ గిరిజన నాయకులతో కలిసి మాచర్ల మండలంలోని నారాయణరెడ్డిపురం, ఏకోనాంపేట గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. సీఎం వైఎస్ జగన్ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల అభివృద్ధే ప్రధాన అజెండాగా పాలన చేశారన్నారు. 50 శాతం నామినేటెడ్ పదవులను కట్టబెట్టిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. వైఎస్ జగన్‌ను మళ్లీ సీఎంను చేసుకుందామని పిలుపునిచ్చారు. సభావత్ రవినాయక్ , ఎంపీటీసీ కేలా నాయక్, మంత్రు నాయక్, మాధ్యా నాయక్ , శ్రీను నాయక్, రంగా నాయక్ , బ్రహ్మం నాయక్ , అంజనీ కుమార్ నాయక్, స్వతంత్ర నాయక్, రాము నాయక్ , స్వామి నాయక్ , రాజు నాయక్ పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ శ్రేణుల ఎన్నికల ప్రచారం

దాచేపల్లి: మండలంలో శనివారం వైఎస్సార్ సీపీ నాయకులు ఎన్నికల ప్రచారం చేపట్టారు. రామాపురంలో వైఎస్సార్ సీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి ఎనుముల మురళీధర్‌రెడ్డి, ఎంపీటీసీ సభ్యుడు ఆకూరి వెంకటరెడ్డి, సర్పంచ్ గుర్రం సైదయ్య, మాజీ సర్పంచ్ కర్నాటి సైదారెడ్డి, మాజీ ఎంపీటీసీ వీరారెడ్డి, పొందుగల గ్రామంలో సర్పంచ్ షేక్ ఇమామ్‌వలి, వైస్ ఎంపీపీ తండా అబ్దుల్ సత్తార్, మాజీ సర్పంచ్ తండా బుడేసా ఇంటింటికీ పర్యటించి, వైఎస్సార్ సీపీ మేనిఫెస్టోను ప్రజలకు వివరించారు. మాదినపాడులో సొసైటీ అధ్యక్షుడు బత్తుల లింగారెడ్డి, సర్పంచ్ అనుముల అంజిరెడ్డి, ఎంపీటీసీ నంద్యాల వీరారెడ్డి, గామాలపాడులో ఎంపీటీసీ షేక్ ఆదాం సాహెబ్, మాజీ సర్పంచ్ వీరయ్య, ఉప సర్పంచ్ పెద హుస్సేన్, మార్కెట్‌యార్డు మాజీ డైరెక్టర్ చాప శేషయ్య ఫ్యాను గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు.



కొత్తూరు గ్రామంలో కరపత్రాలతో హనుమంత్ నాయక్

యువత భారీ బైక్ ర్యాలీ

విజయపురిసౌత్: వైఎస్సార్ సీపీ మాచర్ల మండల నాయకుడు బూడిద శ్రీనివాసరావు ఆధ్వర్యంలో శనివారం విజయపురిసౌత్‌లో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. 200 బైకులు, 50 ఆటోల్లో పార్టీ జెండాలతో యువకులు తిరుగుతూ వైఎస్సార్ సీపీ మాచర్ల అభ్యర్థి పిన్నెల్లి రామకృష్ణారెడ్డిని, నరసరావుపేట ఎంపీ అభ్యర్థి పి.అనిల్‌కుమార్ యాదవ్‌ను గెలిపించాలని కోరారు. పార్టీ నాయకులు రామిరెడ్డి, రమేష్, కృష్ణారెడ్డి, నారి, శ్యాం, సుబ్రహ్మణ్యం, సుమన్, సునీల్, సోమ్లా నాయక్, అంజినాయక్, రవీనాయక్, శామ్యేల్, వాసు, జిలాని, మస్తాన్, ముసలయ్య, భరత్, రషీద్, లక్ష్మీనారాయణ, సాయి, మురళి, కె.అప్పలస్వామి, రామదాసు, రత్నం, ఆనంద్, స్వీట్ షాప్ సైదులు, ఇస్మాయిల్, ప్రదీప్, రాజు, కుమార్ పాల్గొన్నారు.



రామాపురంలో వైఎస్సార్ సీపీ నేతల ప్రచారం



విజయపురిసౌత్ బైకు ర్యాలీలో యువత

అభివృద్ధిని చూసి ఓటు వేయండి

గురజాల: జరిగిన అభివృద్ధిని చూసి వైఎస్సార్ సీపీకి ఓటు వేయాలని మండల కో-ఆప్షన్ మెంబర్ షేక్ పీర్ అహ్మద్ ఓటర్లను కోరారు. శుక్రవారం రాత్రి గంగవరం గ్రామంలో ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు కాసు మహేష్‌రెడ్డి, పి.అనిల్‌కుమార్ యాదవ్‌కు మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బ్రహ్మయ్య తదితరులున్నారు. శనివారం సాయంత్రం ఎన్నికల ప్రచారానికి తెర పడింది. ప్రచార మైక్‌లు మూగబోయాయి. ఎన్నికల నిబంధనలు ప్రతి ఒక్కరూ విధిగా పాటించాలని రిటర్నింగ్ అధికారి జీవీ రమణా కాంత్ రెడ్డి సూచించారు.

మాచర్లలో ముగిసిన ప్రచార హోరు

మాచర్ల: సార్వత్రిక ఎన్నికల ప్రచార హోరు శనివారం సాయంత్రంతో మాచర్లలో ముగిసింది. వైఎస్సార్ సీపీ నియోజకవర్గ అభ్యర్థి పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, నర్సరావుపేట ఎంపీ అభ్యర్థి డాక్టర్ పి.అనిల్‌కుమార్‌యాదవ్, పార్టీ రాష్ట్ర యువజన ఉపాధ్యక్షుడు పిన్నెల్లి వెంకట్రామిరెడ్డి విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. వారి కుటుంబ సభ్యులు రమాదేవి, వెంకటేశ్వరరెడ్డి, రాములమ్మ, నాగమణి ఇంటింటి ప్రచారంలో పాలుపంచుకున్నారు. ఈ నెల 6న సీఎం వైఎస్ జగన్ మాచర్లలో రోడ్‌షో నిర్వహించారు. ఈ సభకు దాదాపుగా 60 వేల మంది పాల్గొని జేజేలు పలికారు. సభ సక్సెస్ కావటంతో వైఎస్సార్ సీపీ శ్రేణుల్లో జోష్ నిండుకుంది. మరోవైపు టీడీపీ అభ్యర్థి జూలకంటి బ్రహ్మనందరెడ్డి, ఆ పార్టీ ఎంపీ అభ్యర్థి లావు శ్రీకృష్ణదేవరాయలుతో కలిసి ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఆయన కుటుంబ సభ్యులు పలు గ్రామాల్లో ఇంటింటి ప్రచారం చేశారు. ఈ నెల 10న మాజీ సీఎం చంద్రబాబు మాచర్లకు రావాల్సి ఉండగా..కార్యక్రమాన్ని రద్దు చేసుకున్నారు. దీంతో టీడీపీ వైపు ఎవరూ కన్నెత్తి చూడలేదు. ప్రతి గ్రామంలో వైఎస్సార్ సీపీ నాయకులు ఇంటింటికీ తిరిగి ఒకటికి నాలుగు సార్లు సంక్షేమ పథకాలను వివరించి, ఓట్లు అభ్యర్థించారు. మరోవైపు వివాదాలు, ఘర్షణలు, దౌర్జన్యాలతో టీడీపీ ప్రచార కార్యక్రమం కొనసాగింది. ఇక కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి విషయానికి వస్తే.. డాక్టర్ రామచంద్రారెడ్డి ఉన్నట్టా..లేనట్లా అన్నట్లే ప్రచారం చేశారు. నాలుగు ఆటోలు పెట్టి కాంగ్రెస్‌ను గెలిపించమని తిప్పడమే తప్పా.. పెద్దగా ఆయన తిరిగింది లేదు. బీఎస్పీ అభ్యర్థి గుండాల సైదులు యాదవ్ నామినేషన్ రోజు హడావుడి చేశారు. గాజు గ్లాసు గుర్తు మీద ఇండిపెండెంట్‌గా పోటీ చేస్తున్న సత్యనారాయణ రాజు కూడా ప్రచారం చేపట్టారు. మాచర్ల బరిలో 15 మంది ఉంటే పట్టుమని..ప్రధాన పార్టీల అభ్యర్థులు మినహా..ఇతరులు ప్రజలకు కనబడలేదు.

విద్యుదాఘాతంతో యువకుడి మృతి

ఈపూరు : మండలంలోని శ్రీనగర్ సమీపంలోని కోళ్ల ఫారం వద్ద విద్యుత్‌షాక్ తగిలి శనివారం ఒక వ్యక్తి మృతిచెందాడు. కోళ్లఫారం సమీపంలో ట్రాన్స్‌ఫారంకు ఫీజులు వేస్తుండగా శ్రీనగర్ గ్రామానికి చెందిన వేము పరమేశ్వరరెడ్డి (26) విద్యుత్ షాక్ తగిలి అక్కడికక్కడే మృతిచెందాడు. మృతునికి భార్య ఇరువురు సంతానం కలరు. సంఘటనా ప్రాంతానికి ఎస్ఐ ఫిరోజ్ చేరుకొని వివరాలు సేకరించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.